REGD No. H 18

విడి ప్రతి 0-25 పై.

24-2-67 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 8

మద్రాసులో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
దిగండి.
★★★
ప్రొప్రయిటరు
మీ మిత్రుడు
కె. లక్ష్మీనారాయణ.

రెడ్డి అండ్ రెడ్డి వారి
కాల్ గ్యాస్ ఏజంట్లు
కావలిలో కాల్‌గ్యాస్
"జమ్స్"
(కావలి-బస్టాండు ఎదురుగా)
★
గూడూరులో కాల్‌గ్యాస్
"భారత్ ఎలక్ట్రికల్స్"
(గూడూరు బజారువీధి)

# కాంగ్రెస్ విజయ దుందుభి - బ్రహ్మానందరెడ్డి జయపతాక

## గెల్చినవారిలో ముప్పాతికమంది ముఖ్యమంత్రి వర్గీయులని అంచనా

## స్వతంత్రులలో అధికులు అయోధ్యులే?

### సంజీవయ్య వర్గాన్ని కలుపుటకు ఢిల్లీలో ప్రయత్నం?



ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయ దుందుభి మ్రోగించింది. శుక్రవారం మధ్యాహ్నంవరకు ప్రకటింపబడిన 280 స్థానాల్లో 163 కాంగ్రెస్‌కు లభించాయి. ఇంక 7 స్థానాల ఫలితాలు ప్రకటింపబడవలసివుంది. మొత్తానికి రాష్ట్రంలో కాంగ్రెస్ వుండిన గందరగోళ స్థితిలో ఈ విజయాలు ఆశ్చర్యకరమైనవి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా మంచిగాలి వీచింది.

కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తే, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జయ పతాక నెగుర వేశారా అనిపిస్తుంది. కాంగ్రెస్‌కు లభించిన 163 స్థానాలలో బ్రహ్మానందరెడ్డిగారి వర్గీయులు 121 మంది అని ఆవర్గానికి చెందిన ముఖ్యులొకరు లెక్కవేసి చెప్తున్నారు. స్వతంత్రులుగా ఎన్నికైన 65 మందిలో అధికసంఖ్యాకులు కాంగ్రెస్ తిరుగుబాటుదారులు. తిరుగుబాటుదార్లంటే సయోధ్యులుకాదు; ఇరువర్గాల వారి ప్రోత్సాహంతో కాంగ్రెస్ అభ్యర్థులను ఢీకొన్న వారని అర్థం, వీరిలో ఎక్కువమంది -30, 35 మంది బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని బలపరచే వారనికూడా వీరంటున్నారు. అందువల్ల నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక సులభమని, ఖాయమని వీరినమ్మకం.

ఇదిట్లావుండగా శ్రీ సంజీవయ్య వర్గాన్ని బ్రహ్మానందరెడ్డితో కలుపుటకు ఢిల్లీలో కృషి జరుగుతున్నదని విశ్వస

—కొరవ 5 వ పేజీలో

# ఈ ఎన్నిక ధోరణులు - పోకడలు

**మా హైదరాబాదు విలేఖరి**

ఎన్నికలు జరిగిపోయాయి; ఇది ప్రచురణ జరిగేనాటికి ఎన్నికల ఫలితాలు మిగతా దేశంతోపాటు మన రాష్ట్రానికి సంబంధించినవికూడా చాలావరకు తెలిసిపోతాయి. ప్రస్తుత మంత్రివర్గం నేడోరేపో రాజీనామా పెడుతుంది. గవర్నరుగారు, కొత్తమంత్రివర్గం ఏర్పడేవరకు పరిపాలనా బాధ్యతను వహించవలసిందిగా బ్రహ్మానందారెడ్డిగారిని కోర్తారు. ఇలాంటి లాంఛనాలు అన్నీ జరిగిపోతాయి. ప్రజాస్వామికపథంలో మనం మరొక మైలురాయి దాటామన్న సంతృప్తి మనందరికీ కలుగుతుంది. కాని ఈ ఎన్నికల్లో మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు కనిపించిన ధోరణులు, పోకడలు; వాటివలన కలగగల ప్రమాదాలనుగూర్చి పరిశీలించుకొనడానికిది తగిన సమయమని భావిస్తాను.

మన ప్రధాని రాజకీయపక్షాలు తమ ఆశయాలగూర్చి కార్యక్రమాల గూర్చి ఎన్నిప్రకటనలుచేసినప్పటికీ, ఇవేవీ వోటర్ల నిర్ణయానికి కారణభూతం కావని అందరూ గుర్తించిన సత్యం. అసలు వోటరు వోటు ఎందుకు చేస్తాడు అనే ప్రశ్నకు, రాష్ట్రం వివిధ ప్రాంతాల్లోని వోటర్లతో మాట్లాడినప్పుడు నాకు లభ్యమైన సమాధానం వివిధంగా ఉంది.

'అయ్యా, మా వూరిలో బావి లేదు, విద్యుత్తులేదు, ఊరికి రోడ్డులేదు. ఫలానా అభ్యర్థిగారు ఈ సౌకర్యాలన్నీ కలిగిస్తారనుకుంటున్నాము' అన్నారు, గ్రామాల్లో పలువురు. "ఆఁ ఎవరువస్తే ఏమిటి మాకు జరిగేదేమిలేదు" అనేవారూ లేకపోలేదు. కాని అధికభాగం, ఏ అభ్యర్థిం ఎన్నుకుంటే మనకు ప్రయోజనకరమవుతుంది అనే ప్రధానమైన ఆలోచన ప్రజల్లో లేకపోలేదు.

కాంగ్రెస్‌వాదుల ఎన్నికల ప్రచారమైనంకూడా ఈ విషయాన్నే ధృవపరుస్తుంది- ఎలాగూ మళ్ళీ మేమే అధికారంలోకి వస్తాము, మీకే సౌకర్యం కావలసినా, సాధించగలవారం మేమే అని. అంతేకాదు, తమలో తిరుగుబాటు వర్గానికి చెందిన అభ్యర్థికి వ్యతిరేకంగా చేసిన ప్రచారంకూడా ఈ పక్కలోనే జరిగింది.

—కొరవ 5 వ పేజీలో

రైతులకు విజ్ఞప్తి



తక్కావి ఋణములకుగాను
గవర్నమెంటువారిచే
అప్రూవుచేయబడిన

భారత్ - లిస్టర్ -
ఫీల్డుమార్షల్
మీనక్ష -
అనిల్

కూయిజాయిలు ఇంజన్లు - మోటార్లు - పంపుసెట్లు - అన్ని రకముల వ్యవసాయ పరికరములు - మేలురకములు మా వద్ద దొరకును.

భారత్ ఇంజనీరింగు కార్పొరేషన్

15/202-A బృందావనం - నెల్లూరు.

అసోసియేట్ ఆఫీసులు:- మద్రాసు, విజయవాడ, గుంటూరు.

ఇండియా అంతట ప్రఖ్యాతివహించిన, రుచికరమైన

Kwality 'క్వాలిటి' ఐస్‌క్రీం

నెల్లూరుజిల్లా అంతటికి విక్రయించుటకుగాను మమ్ములను డిస్ట్రిబ్యూటర్లుగ నియమించినారని తెలుపుటకు మా కెంతో సంతోషముగ నున్నది.

తినుటకు ఆరోగ్యకరమైన యీ చల్లని వస్తువు మా యీ క్రింది అడ్రసులలో లభ్యముకాగలదు

పూర్ణా బిస్కెట్టుఫ్యాక్టరీ

సుబేదారుపేట (ఫోన్ : 294) నెల్లూరు

శ్రీ వెంకటేశ్వరా స్టోర్సు – ఆత్మకూరుబస్టాండు – నెల్లూరు.
పూర్ణా క్యాంటీను – ట్రంకురోడ్డు – నెల్లూరు.
గోపీ రెస్టారెంటు – ట్రంకురోడ్డు – నెల్లూరు.
వెల్‌కం టీ అండ్ కూల్‌డ్రింక్సుస్టాల్ – నాయుడుపేట.

లోకవృత్తం

# మావో రాజ్యంలో జరుగుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమం!

ఈలోకం అంతా చిత్ర విచిత్రం.

అమెరికన్లు వియత్నాంలో అగ్నివర్షాన్ని ఆపినందుకై అభినందనలు వెల్లడినవో లేదో, వెంటనే అమెరికన్లు మళ్ళీ నిప్పులు కురిపిస్తున్నారని వార్తలు వచ్చినవి.

జాన్సన్ ప్రభుత్వ ప్రాపంచిక ధోరణి అస్తవ్యస్తంగా వున్నది. మన కందచేసే ఆహారం విషయంలో ఎన్ని షర్తులో గమనించారుగదా! చివరకు సాయం చేస్తారు, అందరికంటె ఎక్కువే చేస్తారు, కాని దాతలని వారిని ప్రపంచం ప్రశంసించదు. ఇది అమెరికన్ ప్రభుత్వ రథసారథుల స్వయం కృతాపరాధం.

సంకటం – పద బీవాని బలం, అనుకూల్యం – ఈ రెంటిమధ్య అమెరికన్ ఔదార్యం నడుస్తుంది.

వియత్నాంలో బాంబులు వేయడం మానితే, సామరస్యానికి చర్చలు సాగ వచ్చునని ఐ. రా. స కార్యదర్శి, పోప్, బ్రిటిష్ ప్రధాని అన్నారు. అందువలన అమెరికా బాంబులు వేయడం ఆపగానే వారు ఆనందించి, ఆవలిపక్షాన్ని యుద్ధ విరమణకూ, శాంతి చర్చలకూ లొంగదీయ వచ్చుననుకున్నారు.

పెట్టుబడిదారులకు ప్రభుత్వం ఏటేటా పెద్ద మొత్తాలను చెల్లిస్తూవుంది... చైనా బూర్జువా వర్గంలో కెల్లా సంపన్నమైనది జంగ్ కుటుంబం. దాని యజమానికి ఏటా 25 లక్షల యువాన్లు 11 సంవత్స



విలయతాండవం చేస్తున్న మావో

రాలుగా ఇస్తున్నారు... మరో షాంఘై పెట్టుబడిదారుకు ఏటా 70 వేల యువాన్లు ఇస్తున్నారు... చైనా కార్మికునికి ఏటా వచ్చే జీతం అరు లేక ఏడు వందల యువాన్లనే విషయం ఇక్కడ జ్ఞప్తిలో వుంచుకోవలెను..." (చైనా రూపాయలను యువాన్లంటారు).

చేస్తున్నాము? మందమతులమై వున్నాము. లోగానే దాలైలామాను టిబెట్ ప్రభుత్వాధిపతిగా మనం గుర్తించి, ప్రవాసంలో దానిని ఆదరించివుంటే, ఎంత బాగా వుండేది?

ఇప్పటికైనా ఆచార్య కృపలానీ వంటి ధీశాలురనుపిల్చి టిబెట్ విమోచన సహాయక కార్యక్రమాన్ని వారికి అప్పగించవచ్చును. రాజాజీ ఆశీర్వాదంకూడా లభ్యమవుతుంది.

* * *

వింతలింకా అంతంకాలేదు. రష్యా ఇండియాతో కలిసిపోయిందనీ, కొన్ని వందల మైత్రి ఒప్పందాలను రష్యా చైనా పట్ల ఉల్లంఘించిందనీ, చైనా బాహాటంగా ఆరోపించింది.

—కొరవ 7 వ పేజీలో

## టిబెట్, మంగోలియాలను సైతం క్షవర కల్యాణం చేసుకునేటట్లున్నది చైనా!

బ్రిటిష్ ప్రధానికి రష్యా నాయకుడు తోడైనాడు. చైనాలోని మావో చేష్టలను లండన్‌నుంచి ఆయన ఖండించాడు. వియత్నాం శాంతిసాధన మార్గాలలో బ్రిటిష్ దృష్టికి స్వల్పంగా భిన్నంగా రష్యా వైఖరి వున్నట్లు తెలిసినా, వ్యవహారంలో అది అడ్డువచ్చే అంశం కాకుండెను.

వియత్నాం పోరాటాన్ని చైనా భగ్నం చేస్తుందని రష్యా బహిరంగంగా ఆరోపించింది.

ఇటువంటి అనుకూలమైన పరిస్థితిలో ఏదో విధంగా వియత్నాం గొడవను పరిష్కరించుకోకుండా ఆ కుంపటిని అట్లాగే వుంచడంలోని రాజకీయమర్మం ఏమిటో మనకు బోధపడడంలేదు.

* * *

అంతకంటె విచిత్రమైనది మావో రాజ్యంలో జరుగుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమం! రష్యన్లు ప్రచారకార్యక్రమంలో ప్రపంచానికందచేసిన ఐ. హ్రద్లోజ్యానం నమ్ము- నమ్మకపో ధోరణిలో వున్నది. అది 'విశాలాంధ్ర' 17-2-67 పత్రికలో పడింది.

వినండి: "...... ఈనాడు ఒక్క షాంఘైలోనే తొంభైవేలమంది మాజీ

మావో తలపెట్టిన కొత్త విప్లవం ఎవర్ని మంటగల్పడానికి?

ఒక కమ్యూనిస్టు రాజ్యం పెట్టుబడిదారుల వరంగా వర్తిస్తున్నదని మరొక కమ్యూనిస్టు రాజ్యం ఆరోపిస్తున్నది. దీని ప్రభావం?

కమ్యూనిజం అనే జ్ఞానస్నానం చేసినంతమాత్రాన వ్యక్తి నైతికమూల్యం పెరగదని తేలిపోయింది.

మనిషి సజ్జనుడై ప్రవర్తించడానికి వివయములకు అతీతమైనదని తెలుస్తున్నది. ఈ సందర్భంలో తత్వవేత్త (మన రాష్ట్రపతి) రాధాకృష్ణజీ రచించిన Religion and Society (మతము-సమాజము) శ్రద్ధతో చదువదగినది.

* * *

చైనా లోపల మావోరాజ్యం ఇలా కరై పోవడమేగాక, టిబెట్, ఇన్నర్ మంగోలియాలను సైతం క్షవర కల్యాణం చేసుకునేటట్లున్నది. తన సరిహద్దులలో రష్యా సైన్యాలను యుద్ధానికై సన్నద్ధం చేస్తున్నదని చైనా ఆరోపించింది. అది నిజమేఅయితే, ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్ ప్రాంతాలు చైనా చేయిజారిపోవచ్చును.

కాని టిబెట్ విషయమై మనం ఏం

# వారం వారం

దేశ భక్తి

## ఎన్నికలా?- రాజకీయ రచ్చలా?

ఆహా! అతడే దొరికాడు! అతడిమీదా, అతడి గుంపుమీదా వేదాము పోగచేసిన రాళ్ళరువ్వులోనుంచి చివరగా అందులో ఒకరాయి మన వ్యాఖ్యానమంత్రికి తగిలింది. ఆ తర్వాత అతడికి సత్కారం (?) జరిగింది.

ఇందులో అతడి (బిజూపట్నాయక్) చరిత్రగల వ్యక్తివంటి వాండ్లను ఆదరించే సంస్థను ఆక్షేపింతామా లేక వాండ్లమీద కసితీర్చుకోడానికని ఎవరిమీదపడితే వారిమీద రాళ్లురువ్వేవారిని నిందింతామా?- అని ఒక పరిశీలకుడడిగినాడు.

మమ్మల్నడిగితే బిజూ బాపతు వారు ఆ సంస్థలో ప్రాధాన్యం పొంది, వారి నిజస్వరూపం తెలిసిన తర్వాత, నైతికంగా- వారిని ఆదరించిన సంస్థపై-ఎన్ని 'రాళ్లు' పడినవో?

కాని ఎవరెటువంటివారైనా రాళ్లను విసరడం అనే విధానం క్షంతవ్యంకాదు.

* * *

అసలు మన రాజకీయాల రూపమేమిటి? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలకు అర్థమేమిటి? జరిగింది ఎన్నికలా లేక రాజకీయరచ్చలా (Political rioting) ? – అని మరి కొందరు అడుగుతున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పునాది పార్టీ పద్ధతి. తన పార్టీని, సిద్ధాంతాన్ని తానే బహిరంగంగా, ప్రజల సమక్షంలో, పసిపిల్లవాడికి సైతం తెలిసేటట్లు 'ఖూనీ' చేయడానికి పూనుకున్న పార్టీ అనుయాయుల గుంపులను రాజకీయ పార్టీలుగా ఆదరించడం న్యాయమేనా?- ఈ సంశయంవల్ల పై ప్రశ్నలుకలుగుతున్నవని తెలుస్తున్నది.

సీవు గెల్చుకున్నా మరొకడి వోట్లను చీల్చడమే లక్ష్యంగా పెట్టుకున్నవారికి రాజకీయాలలో తావుండవచ్చునా?

ఈ ప్రశ్నలకు నాయకులేమి సమాధానాలు చెబుతారో?

* * *

—కొరవ 7 వ పేజీలో

ఎల్లప్పుడు మా నాగలి మార్కు క్రిమి సంహారక మందులువాడి మీ అమూల్యమైన పంటలను కాపాడండి.



ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెల్లూరు-2.

